genesis Burson-Marsteller

impact www.impactmeasurement.co.in

Date : 21-Aug-2010 Edition : Hyderabad Page No.: 7 Page Name: n.a. Size: 117.5 sq. cm

Sector: FMCG Circulation: 91235 AVE: INR 32900.34 Frequency: Daily

Publication: Andhra Jyothi Title: New advertisement from Kurkure

News Monitored for: Frito Lay - Brands

# కుర్‌కురే సరికొత్త ప్రచారం

## కోటి రూపాయల బంపర్ బహుమతి

హైదరాబాద్ (బిజినెస్ బ్యూరో):

ఫ్రిటోలే ఇండియా తమ కీలక బ్రాండ్ కుర్‌కురేకు మరింత ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. కుర్‌కురే - కుటుంబంతో సమయాన్ని వెచ్చించండి అన్న స్లోగన్‌తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కుర్‌కురే కొనుగోలు దారులకు అనేక విలువైన బహుమతులు అందిస్తామని పెప్సీ ఫుడ్స్ మార్కెటింగ్ హెడ్ విదుర్ వ్యాస్ పేర్కొన్నారు.

కుర్‌కురే కొనుగోలుదారులు తమ కుటుంబంతో తాము సరదాగా ఎలా గడుపుతామన్న అంశంపై వీడియోలను పంపించాల్సి ఉంటుంది. ఇలావచ్చిన వీడియోల్లో ఉత్తమమైన ఒక ఎంట్రీని ప్రతిరోజు ఎంపిక చేసి నలుగురితో కూడిన ఒక కుటుంబాన్ని హాంగ్‌కాంగ్‌లోని డిస్నీ ల్యాండ్‌కు పంపిస్తామని ఆయన తెలిపారు. వినియోగదారులు ప్రతి రోజు బహుమతులను గెలుచుకునే అవకాశం కూడా ఉంటుంది. నాలుగు నెలలపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఎంపికైన ఒక వ్యక్తికి మెగా బంపర్ బహుమతి కింద కోటి రూపాయల విలువ చేసే ఇల్లు లభిస్తుంది. నవంబర్ 30వ తేదీతో ఈ కార్యక్రమం ముగుస్తుంది. ఫ్రిటోలే ఇండియా రానున్న కాలంలో మరిన్ని రెడీ టు ఈట్ ఫుడ్స్‌ను మార్కెట్లోకి తీసుకురానున్నట్లు విదుర్ వ్యాస్ తెలిపారు. త్వరలో దేశీ బీట్స్ పేరుతో ఒక ఐటమ్‌ను తీసుకురానున్నట్లు ఆయన చెప్పారు.






© Andhra Jyothi

www.andhrajyothy.com